# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

epaper.manachourasta.com

సంపుటి : 01 | సంచిక : 115 | మంగళవారం, 24 మార్చి 2026 | పేజీలు : 5




## ఆకట్టుకున్న శ్రీకృష్ణ రాయబారం

జనగామ జిల్లా కేంద్రంలో పాత బీట్ బజార్‌లో నిర్వహిస్తున్న శ్రీ సీతారామ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా సోమవారం సాయంత్రం 7 గంటలకు ఉత్సవ మండపంలో స్థానిక కళాకారులచే శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక పద్య నాటకం ప్రదర్శించారు. ఈ నాటకం అందరినీ ఆకట్టుకుంది.

- మన చౌరాస్తా, జనగామ

5

### రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన

# ఘనత మీదే..

- మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం..
- బీఆర్ఎస్ తీరుపై మండిపడిన మంత్రి సీతక్క



తెలంగాణ అసెంబ్లీలో బ్జడెట్ చర్చలు వాడీవేడిగా సాగుతున్నాయి. సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్ల బీఆరఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ఇప్పుడు ఆ అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఖజానా సరిపోతోందని ఆమె ధ్వజమెత్తారు. 'పాండవులు సంపాదించింది.. కౌరవుల తద్దినానికే సరిపోయినట్లు.. మీరు చేసిన అప్పలకు వడ్డీలు కట్టడమే మాకు సరిపోతోంది..' అంటూ ఆమె ఎద్దేవా చేశారు. - వివరాలు 4లో..



# పరిహారం కోసం

### 40 ఏళ్లుగా న్యాయ పోరాటం

- బాధితులకు రూ.9.7కోట్లు చెల్లించాలని కోర్టు ఆదేశం
- ఆలస్యం కావడంతో ఆర్డీవో ఆఫీస్‌లో వస్తువు జప్తునకు ఆదేశాలు జారీ
- చేతులెత్తేసిని ఆర్డీవో గోపీరాం
- అడ్డుకున్న కార్యాలయ సిబ్బంది

3

జనగామలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ భూ వివాదం.. కాస్తా ఆర్డీవో కార్యాలయానికి చుట్టుకుంది. గడువులో భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వకపోవడంలో ఆర్డీవో కార్యాలయంలోని వస్తువుల జప్తునకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో బాధితులు, కోర్టు అధికారులు సోమవారం ఆర్డీవో కార్యాలయ వస్తువులను జప్తు చేసేందుకు రావడంతో కార్యాలయంలో కొంత గందరగోళం నెలకొంది. - జనగామ, మన చౌరాస్తా




# లోటస్.. బోగస్!

### వైద్య దంపతులపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- హాస్పిటల్ భవనానికి పర్మిషన్ ఉండదు
- ఫైర్ సేఫ్టీ కనిపించదు..
- ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఎక్కడుందో తెవ్వలదు..
- డాక్టర్ల జీతం ప్రభుత్వం నుంచి.. సేవలు మాత్రం ప్రైవేట్ ఆస్పత్రిలో..

జనగామ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్పత్రికి ఉండాల్సిన ఎలాంటి సౌకర్యాలు లేకున్నా.. దానిని దర్జాగా నడిపిస్తున్నాడు.. ఓ ప్రభుత్వ వైద్యుడు.. కాదు.. కాదు.. ప్రభుత్వ వైద్యులు.. ఆస్పత్రిని నడిస్తున్న ఇద్దరు డాక్టర్లు ప్రభుత్వ వైద్యులుగా పనిచేస్తూనే ప్రైవేట్ ఆస్పత్రిలో సేవలు అందించడంపై పలు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. గవర్నమెంట్ హాస్పిటల్‌కు వచ్చిన రోగులను మధ్యవర్తలతో తమ ఆస్పత్రి రప్పించుకుని వారిని నిలువు దోపిడీ చేస్తున్నారనే విమర్శలు వినిస్తున్నాయి. ఈ మేరకు సోమవారం జనగామ కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఏకంగా ఓ కౌన్సిలర్ ఫిర్యాదు చేయడం గమనార్హం.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

2




# లోటస్.. బోగస్!

## వైద్య దంపతులపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

- హాస్పిటల్ భవనానికి పర్మిషన్ ఉండదు
- ఫైర్ సేఫ్టీ కనిపించదు..
- ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఎక్కడుందో తెవ్వలదు..
- డాక్టర్ల జీతం ప్రభుత్వం నుంచి.. సేవలు మాత్రం ప్రైవేట్ ఆస్పత్రిలో..

*జనగామ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆస్పత్రికి ఉండాల్సిన ఎలాంటి సౌకర్యాలు లేకున్నా.. దానిని దర్జాగా నడిపిస్తున్నాడు.. ఓ ప్రభుత్వ వైద్యుడు.. కాదు.. కాదు.. ప్రభుత్వ వైద్యులు.. ఆస్పత్రిని నడిస్తున్న ఇద్దరు డాక్టర్లు ప్రభుత్వ వైద్యులుగా నిర్వహిస్తూనే ప్రైవేట్ ఆస్పత్రిలో సేవలు అందించడంపై పలు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. గవర్నమెంట్ హాస్పిటల్‌కు వచ్చిన రోగులను మధ్యవర్తలతో తమ ఆస్పత్రి రప్పించుకుని నిలువు దోపిడీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు సోమవారం జనగామ కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఏకంగా ఓ కౌన్సిలర్ ఫిర్యాదు చేయడం గమనార్హం.*

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

### అసలు కథ ఇది..

జనగామ పట్టణంలో హన్మకొండ రోడ్‌లో ఉన్న లోటస్ హాస్పిటల్‌ను నిర్వహిస్తున్న వైద్య దంపతులు డాక్టర్ ఏ.స్వప్న, డాక్టర్ డి.లింగమూర్తి ప్రభుత్వ వైద్యులు. భర్త లింగమూర్తి ఘట్కేసర్ ప్రభుత్వ ఆస్పత్రి విధులు నిర్వర్తిస్తుండగా.. భార్య స్వప్న ఆలేరు సర్కారు ఆస్పత్రిలో పని చేస్తున్నారు. అయితే ప్రభుత్వ వైద్యులుగా పని చేస్తున్న వీరు.. అక్కడ మొక్కుబడి విధులు నిర్వర్తిస్తూ.. జనగామలోనే ఎక్కువ సేవలు అందిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వీరు నపిడిస్తున్న లోటస్ హాస్పిటల్ భవనానికి మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతులు లేవని తెలుస్తోంది. అదే విధంగా ఫైర్ డిపార్ట్‌మెంట్ అనుమతులు, హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ ఫైర్ ఎగ్జిట్ కూడా లేకుండా కొనసాగిస్తున్నారని తెలుస్తోంది.

### అధిక ఫీజులు వసూలు చేస్తూ..

ఇక గవర్నమెంట్ హాస్పిటల్‌కు వచ్చే పిల్లలు, డెలీవరీ కోసం వచ్చే మహిళలను దళారుల మద్దతుతో వారి సొంత ఆసుపత్రికి రప్పించుకుంటూ అధిక ఫీజలు వసూలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారనే ప్రచారం జరుగుతోంది. అసలు వీరు గవర్నమెంట్ ఉద్యోగం చేస్తున్నారా..? లేదా వారి హాస్పిటల్ నడుపడం కోసమే గవర్నమెంట్ ఉద్యోగం చేస్తున్నారా..? వీరు గవర్నమెంట్ హాస్పిటల్లో విధులకు హాజరు అవుతున్నారా? లేదా.. ఆ పేరు చెప్పుకుని ప్రైవేట్‌లో పని చేస్తున్నారా? వీరిపై సమగ్ర విచారణ జరిపించాలని సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.



### లోటస్ హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలి

జనగామలో నిర్వహిస్తున్న లోటస్ ఆస్పత్రికి ఎలాంటి పర్మిషన్లు లేవు. ప్రభుత్వ డాక్టర్లుగా ఉన్న ఇద్దరు భార్యభర్తులు అక్కడికంటే ఇక్కడే ఎక్కువగా ఉంటున్నారు. గర్నమెంట్ హాస్పిటల్‌కు వచ్చిన వారిని మధ్యవర్తులతో తమ ప్రైవేట్ ఆస్పత్రికి రప్పించుకుని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. వీరిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

*- మారబోయిన పాండు,*
*15వ వార్డు కౌన్సిలర్*



# వరంగల్ ప్రజావాణిలో 127 వినతులు

**వరంగల్, మన చౌరాస్తా :** జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజావాణికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 127 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 50, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 16, ఇతర శాఖలకు సంబంధించినవి 61 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో, వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖకు, అలాగే సఖి సెంటర్ కోఆర్డినేటర్ శ్రీలతకు పంపించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు పరిష్కరించుతూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజావాణి సందర్భంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, హాజరైన దరఖాస్తుదారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమం ఆలస్యం కావడంతో దరఖాస్తుదారులకు అరటిపండ్లు మరియు బట్టర్ మిల్క్ ప్యాకెట్లను పంపిణీ చేయగా, వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయల మార్కెట్

# నిర్మాణానికి స్థల పరిశీలన

**కమలాపూర్, మన చౌరాస్తా :** కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో రూ.75 లక్షల నిధులతో నిర్మించబోయే కూరగాయల మార్కెట్‌కు సంబంధించి మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, ఎంపీడీవో గుండె బాబు, సర్పంచ్ పబ్బు సతీష్ స్థలాన్ని పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయానికి సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఈ కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ భూమిలో ప్రస్తుతం అనధికారికంగా నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించి, ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ చేయించాలని నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మాట్లాడుతూ, అభివృద్ధిని ఆపకుండా పేదలకు న్యాయం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో నివసిస్తున్న వారికి పక్కా గృహాలు అందిస్తూ, ఒకవైపు అభివృద్ధికి దోహదం చేయడం, మరోవైపు పేదలకు నివాసం కల్పించడం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి, గట్టు శ్రీధర్, నిగ్గుల లింగయ్య, యాకూబ్ పాషా, మిల్కూరు శ్రీనివాస్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, వార్డు సభ్యులు పుల్ల శ్రీనివాస్, పుల్ల ఐలయ్య తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిహారం కోసం..

## 40 ఏళ్లుగా న్యాయ పోరాటం

- బాధితులకు రూ.9.7కోట్లు చెల్లించాలని కోర్టు ఆదేశం
- ఆలస్యం చేయడంతో ఆర్డీవో ఆఫీస్‌లో వస్తువు జప్తునకు చర్యలు
- చేతులెత్తేసిన ఆర్డీవో గోపీరాం
- అడ్డుకున్న ఆర్డీవో కార్యాలయ సిబ్బంది



**జనగామ, మన చౌరాస్తా :** జనగామలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ భూవివాదం.. కాస్తా ఆర్డీవో కార్యాలయానికి చుట్టుకుంది. గడువులోగా భూనిర్వాసితులకు పరిహారం ఇవ్వకపోవడంలో ఆర్డీవో కార్యాలయంలోని వస్తువుల జప్తునకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో బాధితులు, కోర్టు అధికారులు సోమవారం ఆర్డీవో కార్యాలయ వస్తువులను జప్తు చేసేందుకు రావడంతో కార్యాలయంలో కొంత గందరగోళం నెలకొంది.

### అసలేం జరిగింది..

1981లో జనగామలోని సిద్ధిపేట రోడ్డు సర్వే నెంబర్లు 24, 26, 465లో ఉన్న సుమారు 18.10 ఎకరాల భూమిని అప్పటి ఏపీ హౌసింగ్ బోర్డు అధికారులు స్వాధీనం చేసుకుంది. ఈ భూములకు సంబంధించిన పరిహారం అంశంపై బాధితులు న్యాయ స్థానాన్ని ఆశ్రయించగా.. గజానికి రూ.39 చొప్పున పరిహారం చెల్లించాలని న్యాయ స్థానం గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే పరిహారం చెల్లింపులో ఆలస్యం కావడంతో బాధితులు మరోసారి కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో సుమారు 5 నెలల కింద రూ.9,07,79,989 పరిహారం చెల్లించాలని తీర్పు ఇస్తూ గడువు నిర్ణయించారు. గడువు ముగిసినా అధికారులు పరిహారం చెల్లించకపోవడంతో ఆర్డీవో కార్యాలయ ప్రాపర్టీని జప్తు చేయాలని కోర్టు ఆదేశించింది.

### చేతులెత్తేసిన ఆర్డీవో..

ఆర్డీవో కార్యాలయ వస్తువులు జప్తు చేసేందుకు వచ్చిన కోర్టు అధికారులు, బాధితులకు ఆర్డీవో గోపీరాం నిర్లక్ష్యంగా జవాబు ఇచ్చారని వారు ఆరోపించారు. అయితే కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం సంబంధిత శాఖకు తాము అప్పీల్ చేశామని, కోర్టు ఆదేశాల ప్రకారం బాధితులకు రావాల్సిన మొత్తాన్ని డిపాజిట్ చేయాలని కోరామని ఆర్డీవో పేర్కొన్నారు. లేని పక్షంలో కోర్టు ఆర్డర్ ప్రకారం నడుకుంటామంటూ సమాధానం ఇస్తూ అక్కడి వెళ్లిపోయారు. దీంతో బాధితులు, కోర్టు అధికారులు కార్యాలయంలోని వస్తువులను బయటకు తీసుకురాగా కార్యాలయ సిబ్బంది అడ్డు చెప్పడంతో తిరిగి లోపల పెట్టారు. మొత్తానికి ఈ న్యాయ పోరాటం ఏటు వైపు వెళుతుందో వేచిచూడాలి మరి..!







### మాకు న్యాయం చేయాలి



మా భూమి తీసుకున్నారు. కానీ ప్రభుత్వ ఎలాంటి పరిహారం ఇవ్వలేదు. 40 ఏళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నా.. న్యాయం జరుగడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు కనికరించి మాకు న్యాయం చేయాలి. మాకు రావాల్సిన పరిహారం అందించాలి.

*- చెంచారపు శోభ,* బాధితురాలు

### కోర్టు ఆదేశాలను లెక్కచేయండం లేదు



భూమి కోల్పోయిన ఐదు కుటుంబాలు దాదాపు 40 ఏళ్లుగా కోర్టు చట్టూ తిరుగుతున్నాయి. ఆ పది మంది సభ్యుల్లో ఇప్పటికి నలుగురు చనిపోయారు కూడా. కానీ.. ఇంకా ప్రభుత్వం నుంచి పరిహారం మాత్రం అందలేదు. అధికారులు కోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయడంలేదు. *- సత్యానారాయణరెడ్డి,* బాధితుడు




# బడ్జెట్‌లో బీసీలకు మొండిచేయి : టీఆర్పీ

**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో బీసీ వర్గాలకు జరిగిన ఘోర అన్యాయంపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ జనగామ జిల్లా కమిటీ తీవ్రంగా మండిపడింది. పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు.. పట్టణ అధ్యక్షుడు గడ్డం కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు బడ్జెట్ లో నామమాత్రపు కేటాయింపులు కూడా చేయక పోవడం దురదృష్టకరమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ఎన్నికల సమయంలో బీసీల ఓట్ల కోసం 'కామారెడ్డి డిక్లరేషన్' పేరుతో అబద్ధపు హామీలిచ్చి, ఇప్పుడు బడ్జెట్ లో మొండిచేయి చూపించారని విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం ఆగదని, రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సంతోష్, జనగామ మండల అధ్యక్షులు ప్రశాంత్, యూత్ మండల అధ్యక్షులు ముక్క విష్ణువర్ధన్, రఘునాథ్ పల్లి మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గౌడ్, సోషల్ మీడియా నార్త్ స్టేట్ కన్వీనర్ కాసోజు బ్రహ్మాచారి, లకావత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# కవి భుజేందర్‌కు ఘనం సత్కారం

**హనుమకొండ, మన చౌరాస్తా :** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ బహు భాష కవి సమ్మేళనంలో జనగామ జిల్లా పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన కవి కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ పాల్గొని "నిజాన్ని నిర్భయంగా చెప్పేదే కవిత" అనే శీర్షికతో కవితా గానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ ఏసీపీ విజయ్ కుమార్ చేతుల మీదుగా కవి భుజేందర్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ మహమ్మద్ సిరాజోద్దీన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆచార్య వెలిదండి రవికుమార్, బీటవరం శ్రీమన్నారాయణ, అన్వర్, పోతన చారి, వివిధ రాష్ట్రాలకు చెందిన కవులు సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# వారికి భారతరత్న అవార్డులు ప్రకటించాలి



**జనగామ, మన చౌరాస్తా** : భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లకు భారతరత్న అవార్డులను ప్రకటించాలని, ఆ ముగ్గురి అమరత్వం గురించి పాఠ్యాంశాల్లో కూడా చేర్చాలని అని భగత్ సింగ్ యూత్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం జనగామలో భగత్ సింగ్ చౌక్ వద్ద భగత్ సింగ్‌కు నివాళులు అర్పించారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారిని ప్రభుత్వం గౌరవించాలన్నారు.


## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన

# ఘనత బీఆర్ఎస్‌దే..

- మీరు చేసిన అప్పులకు.. వడ్డీలు కట్టలేకపోతున్నాం..
- బీఆరఎస్ తీరుపై మండిపడిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, మన చౌరాస్తా :** తెలంగాణ అసెంబ్లీలో బ్జడెట్ చర్చలు వాడీవేడిగా సాగుతున్నాయి. సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్ల బీఆరఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, ఇప్పుడు ఆ అప్పులకు వడ్డీలు కట్టడానికే ప్రభుత్వ ఖజానా సరిపోతోందని ఆమె ధ్వజమెత్తారు. పాండవులు సంపాదించింది కౌరవుల తద్దినానికే సరిపోయినట్లు.. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే మాకు సరిపోతోందని అంటూ ఆమె ఎద్దేవా చేశారు. హరీష్ రావు తన నియోజకవర్గంలోనే రైతులకు అప్పులు ఉన్నాయని చెబుతున్నారని, మరి ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉండి కూడా పదేళ్లలో ఎందుకు రుణమాఫీ చేయలేకపోయారని సీతక్క ప్రశ్నించారు. ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి గత ప్రభుత్వం రైతులను వంచించిందని, ఇప్పుడు ఆరు నెలల తమ పాలనపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమమే నిధులు, నియామకాల కోసం జరిగిందని గుర్తు చేసిన సీతక్క, బీఆరఎస్ పదేళ్ల పాలనలో ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ గ్యారెంటీ ఇచ్చిందని నిలదీశారు. కేవలం నోటిఫికేషన్లు ఇస్తే సరిపోదని, తాము అధికారంలోకి రాగానే వేల సంఖ్యలో నియామక పత్రాలు అందజేసి పేద కుటుంబాల్లో వెలుగులు నింపామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు , నూతనంగా ప్రకటించిన 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాలను చూసి బీఆరఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. 'మీరు పదేళ్లలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో లెక్క చెప్పండి.. మేము ఈ రెండేళ్లలో ఎన్ని ఇస్తామో చూపిస్తాం..' అని ఆమె సవాల్ విసిరారు. హరీష్ రావు పడుతున్న బాధ అంతా అధికారం పోయిందనే తప్ప, ప్రజల మీద ప్రేమతో కాదని సీతక్క వ్యాఖ్యానించారు. సీటు మారగానే చరిత్ర మారిపోదని, పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు చేయని పనుల గురించి ఇప్పుడు మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ప్రజల కోసం తాము చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోవద్దని ఆమె సూచించారు.





# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, మన చౌరాస్తా :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన గ్రీవెన్స్‌లో అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను త్వరతగతిన పరిష్కరించి వారికి సమాచారం అందించాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 207 వినతులు రాగా అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి. కొడకండ్ల మండలానికి చెందిన బంగారు మల్లిఖార్జున్ తనకు ఇంత వరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయలేదని, ప్రస్తుతం వృధ్యాప్య ఫించన్ తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ సదరు వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు.చిల్పూరు మండలం, లింగంపల్లిలో నివాసం ఉంటున్న రమేష్ పేరున సర్వే నంబర్ 343లో 17.33 ఎకరాల భూమి కలదని, అందులో నుండి 15 ఎకరాల 39 గుంటల భూమిని ఇతరులకు అమ్మడం జరిగిందని, మిగతా భూమిని మా తల్లిదండ్రుల వారసుడిగా అతని పేరు మీద మార్చి పట్టా ఇప్పించగలరని కోరుతూ విన్నవిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్న పేట గ్రామానికి చెందిన బేతి మాధవి ఆమె భర్త మురళి మృతి చెందారని, తాను నిరుపేదనని... తనకి వితంతు ఫించన్ మంజూరు చేయగలరని కోరుతూ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, వివిధ శాఖల అధికారులు, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.




# వరంగల్ కలెక్టరేట్‌లో అరణ్య దినోత్సవం

వరంగల్, మన చౌరాస్తా : వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ప్రపంచ అరణ్య దినోత్సవం సందర్భంగా సోమవారం వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సామాజిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఎమ్‌జేపీటీ పాఠశాలలు, గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలలో "పర్యావరణ పరిరక్షణ" అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల సృజనాత్మక చిత్రాలను జిల్లా కలెక్టరేట్ లో ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. చిన్నారుల మనసులోని ప్రకృతి ప్రేమ, పచ్చదనం పట్ల ఉన్న అభిరుచి, భవిష్యత్తుపై వారి ఆశలు ఆ చిత్రాల్లో ప్రతిబింబించాయి. ముఖ్యంగా జీహెచ్ఎస్ కరీమాబాద్ విద్యార్థులు రూపొందించిన చిత్రాలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ ప్రత్యేకంగా నిలిచాయి. ఈ చిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారి సందర్శించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, "అరణ్యాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.. నేటి విద్యార్థులలో పెరుగుతున్న పర్యావరణ చైతన్యం భవిష్యత్తుకు ఆశాజనక సంకేతం" అని పేర్కొన్నారు. జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవం లేదా ఇతర ముఖ్య సందర్భాలలో కనీసం ఒక మొక్క నాటాలని సూచించారు. అలాంటి చిన్నచిన్న ప్రయత్నాలు కలిసొస్తే పర్యావరణాన్ని సంరక్షించడం సులభమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ చిత్రలేఖన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న అందరికీ బుక్కులు, పెన్నులు, ధ్రువపత్రాలను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.



# బీజేపీ నేతల ముందస్తు అరెస్టు

**అక్కన్నపేట, మన చౌరాస్తా :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీల అమలుతో పాటు ఎన్నికల హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన "అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమానికి వెళ్లే నేతలను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అక్కన్నపేట మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. అరెస్టైన వారిలో అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామాంచ మహేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కర్ణకంటి నరేష్, మాజీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరచారి, మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్ ఉన్నారు. బీజేపీ నాయకులు తమ నిరసన కార్యక్రమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.







## ఆకట్టుకున్న నాటక ప్రదర్శన

జనగామ జిల్లా కేంద్రంలో పాత బీట్ బజార్‌లో నిర్వహిస్తున్న శ్రీ సీతారామ నవరాత్రి ఉత్సవాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. వేడుకల్లో భాగంగా సోమవారం సాయంత్రం 7 గంటలకు ఉత్సవ మండపంలో స్థానిక కళాకారులచే శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక పద్య నాటకం ప్రదర్శించారు. ఈ నాటకం అందరినీ ఆకట్టుకుంది. ఈ ఆదునిక కాలంలో జానపద కళకు జీవం పోస్తూ ఈ నాటకంలో నటించిన వారిని ప్రతీ ఒక్కరూ అభినందించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*









## భీమదేవరపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కావేరీ సీడ్స్ అధినేత గుండవరపు భాస్కర రావు జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుండవరపు పవన్ బాబు, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి పాల్గొన్నారు. చల్మెడ హాస్పిటల్ నుంచి వచ్చిన వైద్య బృందం శిబిరంలో సుమారు 520 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కావేరీ సీడ్స్ అధినేత గుండవరపు భాస్కర రావు, ఆయన సతీమణి వనజా దేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొప్పూర్ సర్పంచ్ గద్ద కుమారస్వామి, ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య, వార్డు సభ్యులు లలిత, విజయ, సంధ్య, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు, బొల్లంపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని యువకుడి మృతి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మంగళపల్లి బస్టాండ్ వద్ద సోమవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం.. మంగళపల్లి గ్రామానికి చెందిన కదిరి కిరణ్ (32) కుటుంబ పోషణ కోసం హైదరాబాద్‌లో కార్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పండుగ సెలవుల సందర్భంగా ఇంటికి వచ్చిన కిరణ్, తిరిగి విధులకు వెళ్లేందుకు సోమవారం ఉదయం సుమారు 5:12 గంటలకు మంగళపల్లి బస్టాండ్ వద్ద హుస్నాబాద్ వైపు వెళ్లడానికి వేచి ఉన్నాడు. ఈ క్రమంలో ఒక ద్విచక్ర వాహనదారుని లిఫ్ట్ అడిగి బండి ఎక్కిన వెంటనే, వెనుక నుంచి అతివేగంగా వచ్చిన మట్టి టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కిరణ్ అక్కడికక్కడే మృతిచెందగా, వంగర గ్రామానికి చెందిన అంబాల రాజు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని సమీప ఆసుపత్రికి తరలించారు.

### స్థానికుల ఆందోళన..

ఇదే ప్రాంతంలో ఈ ఏడాదిలో మట్టి టిప్పర్లు ఢీకొని ఇప్పటికే నలుగురు మంగళపల్లి వాసులు



ప్రాణాలు కోల్పోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుస ప్రమాదాలపై ఆగ్రహంతో మట్టి టిప్పర్లను అడ్డుకుని మంగళపల్లి వాసులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, అతివేగంగా నడుస్తున్న టిప్పర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సతీశ్‌కు ఉగాది పురస్కారం

**ఎల్కతుర్తి, మన చౌరాస్తా :** హైదరాబాద్‌లో నిర్వహించిన పద్మశాలి టెక్స్టైల్స్ అండ్ లైఫ్ స్టైల్ ఎక్స్‌పో సందర్భంగా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన గుండేటి సతీష్‌కు "పద్మశాలి ఉగాది సేవ పురస్కారం" ప్రదానం చేశారు. సమాజ సేవలో ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా సతీష్ ఈ పురస్కారం అందుకున్నారు. అలాగే తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాల్లకటి రాజ్ కుమార్ , తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ , సభ అధ్యక్షులు డాక్టర్ మార్తా రమేష్ సమక్షంలో కుల బాంధవుల మధ్య ఈ అవార్డు ప్రదానం జరిగింది. రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడం పట్ల గుండేటి సతీష్ ఆనందం వ్యక్తం చేస్తూ, తనకు సహకరించిన పద్మశాలి సమాజ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.






## ప్రత్యేక పంచాయతీ హోదా కల్పించాలి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** కరీంబాద్‌ను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కాలనీ వాసులు, గ్రామస్తులు జిల్లా అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాషా కాలనీ వాసులు మాట్లాడుతూ, ప్రత్యేక గ్రామపంచాయతీకి కావలసిన అన్ని అర్హతలు కరీంబాద్‌కు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం రంగయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉండడంతో అక్కడికి వెళ్లాలంటే వంగర గ్రామం దాటి వెళ్లాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో కూడా సరైన రహదారి లేకపోవడంతో సుమారు ఐదు కిలోమీటర్ల దూరం చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు తెలిపారు. జనాభా పరంగా కూడా పంచాయతీకి అవసరమైన అర్హతలు ఉన్నందున, కరీంబాద్‌ను తక్షణమే ప్రత్యేక గ్రామపంచాయతీగా గుర్తించాలని వారు అధికారులను కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన డీసీసీ అధ్యక్షురాలు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా నూతన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ లకావత్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా అభివృద్ధి, ప్రజాసేవకు సంబంధించిన అంశాలపై సానుకూలంగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



నూతన కలెక్టర్‌కి ఆమె శుభాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**